STUAP
రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
The State Teachers' Union, Andhra Pradesh
STU
H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# C.P.S CONTRIBUTION నుండి పాక్షిక ఉపసంహరణ

**కూర్పు:**శ్రీ డి.దేవరత్నం స్కూలు అసిస్టెంట్(లెక్కలు)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బ్రాహ్మణపల్లి
పిడుగురాళ్ళ మం.,గుంటూరు జిల్లా.9949407437.

శ్రీ షేక్ మహమ్మద్ రఫీ, సె.గ్రే.టీ.
మం.ప.ప్రా.పాఠశాల(సీతారాంపురంతండా)
పిడుగురాళ్ళ-522413,గుంటూరు జిల్లా.9290794844

**Cir.Memo No.F2/3058/2013, Dated: 29/10/2018 of DTA., AP., Amaravathi** వారి యొక్క సమగ్రమైన సూచనలు అనుసరించి ఉద్యోగి యొక్క ప్రాన్ అకౌంటు నందు జమ కాబడిన ఉద్యోగి 10% కంట్రిబ్యూషన్ మొత్తం నుండి (ప్రభుత్వ కంట్రిబ్యూషన్ 10% మినహాయించి) **పాక్షిక ఉపసంహరణగా లోను** మొత్తము 25%మించకుండా మాత్రమే క్రింద తెలుపబడిన నియమ నిబంధనలు అనుసరించి మరలా తిరిగి చెల్లించే విధంగా లేకుండాపొందేందుకు వెసులుబాటును ఉపాధ్యాయ సంఘాల పోరాటాల ప్రాతినిధ్యం మేరకు ప్రభుత్వం ఈ అవకాశము కల్పించింది.

**నిబంధనలు:**

1) నూతన పెన్షన్ స్కీములో చేరిన కనీసం 3 సం॥ల పూర్తి కాబడిన వారే అర్హులు.
2) చందాదారుడు చెల్లించిన దానిలో ధరఖాస్తు చేసే నాటికి వారి ఖాతాలో జమకాబడియున్న దానిలో 25%వరకు మాత్రమే పాక్షిక ఉపసంహరణకు అవకాశం కలదు.
3) ఏమైన నివాసం చందాదారుని పేర, జాయింటుగా కలిగి యున్నచో, గృహ నిర్మాణం నిమిత్తంగా లేక ప్లాట్ కొనుగోలు నిమిత్తంగా ఉపసంహరణకు అవకాశము లేదని గమనించాలి.
4) చందా దారుడు తన సర్వీసు మొత్తంలో గరిష్టంగా మూడు సార్లు మాత్రమే ఉపసంహరణకు అనుమతిని యిస్తారు.
5) చందా దారుడు ఆనారోగ్యంతో బాధపడదచున్న సంధర్భంలో వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా చందాదారుడు తరపున ధరఖాస్తును సంబంధిత అధికారులకు సమర్పించవచ్చును.
6) పాక్షిక ఉపసంహరణకు ఫారం నెం: 601 PW ద్వారా మాత్రమే సమర్పించవలసి యున్నది.

## పాక్షిక ఉపసంహరణ ఏ అవసరం నిమిత్తం & జత పరచవలసిన ధృవపత్రములు

1) పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం - చట్టబద్దంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వర్తిస్తుంది.
(Attested copy of admission letter of the institute along with Fee Schedule)

2) పిల్లల వివాహ ఖర్చుల నిమిత్తం - చట్టబద్దంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వర్తిస్తుంది.
Self – Declaration (annexed herewith)

3) గృహ నిర్మాణం నిమిత్తం లేదా ప్లాట్ కొనుగోలు నిమిత్తం.
Attested copy of Title documents of the Property, Approved Plan and Self-declaration (or) Loan offer letter from a housing finance company/ Bank; and self-declaration (annexed herewith)

4) చందా దారుడు, భార్య, పిల్లలు, చందా దారుని మీద ఆధారపడిన తల్లిదండ్రులకు క్రింద తెలుపబడిన వైద్య ఖర్చుల నిమిత్తం. (Certificate form Doctor)
1)Cancer, 2) Kidney Failure, 3) Primary Pulmonary Arterial Hypertension, 4)Multiple Sclerosis, 5) Major Organ Transplant, 6) Coronary Artery Bypass Graft, 7) Aorta Graft Surgery, 8) Heart Valve Surgery, 9)Stroke, 10)Myocardial Infarction, 11) Coma, 12) Total blindness, 13) Paralysis, 14) Accident of Serious / Life threatening nature 15) any Other critical illness of a life threatening nature as stipulated in the circulars, guidelines or notifications issued by the authority from time to time.

5) చందా దారుడు మానసిక, శారీరక, ఆరోగ్య కారణాల దృష్ట్యా అశక్తుడైనపుడు
Certificate from Doctor; and expenses vouchers.

పై తెలుపబడిన అవసరాల దృష్ట్యా సంబంధిత ప్రొఫార్మా 601 PW & Annexure నందు వివరాలు నింపి, అవసరమైన డాక్యుమెంట్లు జతపరచి, సంబంధిత నోడల్ అధికారుల ద్వారా ఆన్‌లైన్‌లో క్రింద తెలుప బడిన ప్రకారంగా CRA, Mumbai వారికి ఆఫ్‌లైన్‌లో తగుచర్య నిమిత్తం ప్రతిపాదనలు సమర్పించాలి.

1) డి.డి.ఓ. గారికి సంబంధిత ఉద్యోగి ఆన్‌లైన్‌లో CRA సిస్టమ్‌లో విత్‌డ్రా చేయు శాతము, ఏ కారణము ద్వారా విత్‌డ్రా చేయుచున్నారో, బ్యాంకు అకౌంట్ వివరాలు ఇతర ముఖ్యమైన విషయాలు తప్పనిసరిగా నమోదుపరచిన తదుపరి ఆన్‌లైన్ నందు రిఫరెన్స్ నెంబరు జనరేట్ అవుతుంది. తదుపరిగా సంబంధిత ప్రొఫార్మా నందు సిగ్నేచర్ చేసి, సంబంధిత ధృవపత్రాలను (ఉద్యోగి అర్జీ, బ్యాంకు అకౌంట్ మొదటి పేజి, ఆధార్, పాన్ కార్డు మరియూ ఎందునిమిత్తం లోనుకి అప్లయి చేయుచున్నారో సంబంధిత డాక్యుమెంటును జతపరచి మూడు సెట్లు ఫిజికల్‌గా సంబంధిత డి.డి.ఓ.కు విధిగా సమర్పించవలయును.

2) సంబంధిత డి.డి.ఓ అన్ని ధృవ పత్రములను క్షుణ్ణంగా పరిశీలించి కవరింగు లెటరుతో ఫిజికల్‌గానే సంబంధిత ట్రెజరీ అధికారి వారికి డూప్లికేట్‌లో ప్రతిపాదనలు సమర్పించాలి.

3) సంబంధిత ట్రెజరీ అధికారి కూడా అన్ని ధృవపత్రములను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో ఆథరైజేషన్ చేసి, సంబంధిత ఒక సెట్ ప్రతిపాదలను తగుచర్యనిమిత్తం CRA, Mumbai వారికి ఫిజికల్‌గానే పంపవలెను. ట్రెజరీ అధికారి ఈవివరాలు అన్నియూ వాచరిజిష్టరు నందు నమోదుచేయాలి.

4) CRA, Mumbai వారు ప్రతిపాదనలను పరిశీలించి డైరక్టుగా సంబంధిత ఉద్యోగి బ్యాంకు అకౌంటు నందు ఎలక్ట్రానిక్ సిస్టమ్ ఆన్‌లైన్ ద్వారా జమ చేయుదురు.

***రాష్ట్రోపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్,గుంటూరు జిల్లాశాఖ వారి యొక్క అభినందనలతో*** –Ratnam-Rafi